అమృతాంజనివారి
గ్రామరమంధు
Amrutanjan RING WORM OINTMENT
అన్ని చర్మ వ్యాధులకు

ఆంధ్రపత్రిక

అమృతాంజనము
అన్ని కష్టాలకు అమృతము

The Andhra Patrika - Madras సంపుటం 45. సంచిక 207 FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO గురువారం 30-10-1958 Reg. No. M. 1118 4 పుటలు 7 నయాపైసలు

ఆంధ్ర గ్రామాల మంచినీటి సప్లయి పథకానికి రు 550 వేలు

ఈయేటికి కేటాయించాలని రాష్ట్రప్రభుత్వ నిర్ణయం

జిల్లాకు రు 50 వేలు ఇస్తారు

('ఆంధ్ర పత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 29: మంచినీటి సప్లయికీ, పారిశుద్ధ్యానికీ సంబంధించిన జాతీయపథకమూ, సమాజాభివృద్ధి కార్యక్రమాలూ, జాతీయాభివృద్ధి కార్యక్రమాలూ అమలు జరగని గ్రామాలలో మంచినీటి సప్లయి సౌకర్యం ఏర్పాటు చేసేందుకు ఆంధ్రప్రాంతంలోని జిల్లాలకు-జిల్లాకు రు 50 వేలు చొప్పున రు 550 వేలు కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది.

నిజంగా మంచినీటి సప్లయి కొరత ఉన్న ప్రాంతాలలో, ఆయాప్రాంతాలలోని ప్రజలు కొంతవిరాళం ఇవ్వాలని పట్టుపట్టకుండా యీ పథకంప్రకారం పనిని వెంటనే ప్రారంభిస్తారు. అయితే ఆయా ప్రాంతాలలోని ప్రజలు విరాళం ఏమైనా ఇస్తే వినియోగించుకొంటారు.

వచ్చే ఆర్థిక సంవత్సరంలో కూడా యీ పథకం ప్రకారం ఇంతే మొత్తమే ఖర్చుపెడ్తారు.

ఆంధ్రప్రాంతంలోని గ్రామాలలో మంచినీటి సప్లయి సౌకర్యాలను వీలైనంతగా ఏర్పాటుచేసే వ్యవహారాన్ని [illegible] పరిశీలించి పైన విషయం [illegible] తెచ్చింది.

[illegible] మంచినీటి సప్లయి

కేంద్ర ఆరోగ్యమంత్రి ఉద్ఘాటన

న్యూఢిల్లీ, అక్టోబరు 28: పట్టణాలకు, పల్లెలకుగూడా పరిపుష్టమైన మంచినీటి సరఫరా సమకూర్చవలసిన అవసరం వున్నదని, డబ్బు లేదని ఇక్కడ సంతోషించదగదని కేంద్ర ఆరోగ్యమంత్రి శ్రీకళ్యాణ్‌కుమార్ నేడు అఖిలభారతి ప్రజారోగ్య విభాగం ఇంజనీర్ల మహాసభను ప్రారంభిస్తూ అన్నారు.

ఈ సభలో పానింగు కమిషన్ ఉపాధ్యక్షుడు శ్రీ వి. టి. కృష్ణమాచారిగూడా మాట్లాడారు. ప్రతిరాష్ట్రంలో ప్రజారోగ్యవ్యవస్థలు ఏర్పడాలనీ, ఆ వ్యవస్థలు ఏర్పడకపోతే, చేసుకున్న కార్యక్రమాలు అనుకున్నట్లు సాగవని చెప్పారు.

ప్రజారోగ్యశాఖ ఇంజనీరింగు విభాగం డైరెక్టరు జనరలు శ్రీ కె. ఎస్. కృష్ణమూర్తిగూడా ఈమాటలే తమ నివేదికలో ఉట్టంకించి వున్నారు. ప్రతిరాష్ట్రంలో ప్రజారోగ్యశాఖ ఇంజనీరింగు విభాగాలు పెంపొందవలసివున్న అవసరాన్నిగూర్చి ఆయన తమ నివేదికలో సూచించారు.

జగ్గయ్యపేట-సూర్యాపేట బస్సులు బంద్

జగ్గయ్యపేట, అక్టోబరు 28: ఈ పట్టణానికీ, సూర్యాపేటకు మధ్య రాకపోకలు సాగించే 12 బస్సులకు శాఖాధికారి అనుమతులను కూడా ఇవ్వడానికి నిరాకరించినందువల్లా, రవాణాశాఖ బస్సులను వీటికి బదులుగా ప్రవేశపెట్టనందువల్లా ఈ వేళ రాకపోకల పరుగులాయలు లేక ప్రజలు చాలా ఇబ్బందిపడవలసి వచ్చింది.

పై 12 బస్సులకు లోగడ ఇచ్చిన అనుమతుల గడువు తీరిపోయింది. బస్సులనిలయంలో ప్రయాణీకులు గుంపులు, గుంపులుగా చేరి పడిగాపులు కాస్తున్నారు. పట్టణంలో వ్యాపారం స్తంభించిపోయింది. (స్వ. వి.)

200 మందికి విషాహారము

మైసూర్‌వద్ద సంఘటన

బెంగుళూరు అక్టోబరు 28: మైసూరుకు 86 మైళ్ళదూరంలో ఉన్న గుండ్లుపేటలో సుమారు 200 మంది విషమిశ్రితాహారం తిన్నట్లు అనుమానిస్తున్నారు.

గుండ్లుపేట పట్టణంనుంచి 150 మందిని ఆసుపత్రి గ్రామాలనుంచి 50 మందిని గత ఆదివారంనాడు ఆస్పత్రిలో చేర్చినట్లు అధికారులకు అందిన సమాచారాన్నిబట్టి తెలిసింది.

[illegible] చేయడానికి పంపారు. వీరిలో చాలా మంది కోలుకున్నారనీ, ప్రమాదంగా ఉన్నవారికి చికిత్స జరుగుతున్నదనీ మైసూరు జిల్లా వైద్యాధికారి తెలియజేశారు.

నీవిన్ ప్రమాణ స్వీకారం

రంగూన్ అక్టోబరు 29: జనరల్ నీవిన్ ఇవాళ బర్మా ప్రధాన మంత్రి పదవి తీసుకున్నారు. అన్యాయుడు యునిన్‌మాంగ్, ఈయనచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఉత్సవం అన్యాయ ప్రాసాదంలో దర్బారు హాలులో జరిగింది. విదేశాల రాయబారులు ఉన్నతోద్యోగులు సహా అనేక మంది హాజరైనారు.

ఉత్తర కొరియాలో చైనా సైన్యాలు

శ్రీ డలెస్ అభిప్రాయం

వాషింగన్, అక్టోబరు 28: ఉత్తర కొరియానుంచి చైనా సైన్యాల ఉపసంహరణకు అంత ప్రాముఖ్యం ఏమీ లేదని పత్రికల ప్రతినిధుల సమావేశంలో అమెరికా విదేశాంగశాఖమంత్రి శ్రీజాన్ ఫాస్టర్ డలెస్ అన్నారు. "చైనా సైన్యాలు యాలూనది అవతలికిమాత్రమే వెళ్ళిందని, అంటే ఏ క్షణంలో సైనాత్వంగా సైన్యాలను ఉత్తరకొరియాలోకి చైనా పంపించవచ్చు. ప్రస్తుతి సైన్యాలు ప్రత్యేకంగా ఒక పనిమీద ఉత్తరకొరియాలో ఉన్నవి. ఆపని— ఎన్నికలద్వారాను కొరియానుపమెక్యం చేసేపని ఇంకా జరగవలసి ఉన్నది. ప్రస్తుతి సైన్యాలను పూర్తిగా ఉపసంహరించడానికి అనుకూల పరిస్థితులు ఇప్పుడు ఏర్పడినవని నేను అనుకోవడం లేదు.

చైనా కాల్పులు: శ్రీ డలెస్ తీవ్ర విమర్శ

వాషింగన్, అక్టోబరు 28: తైవాన్ (ఫార్మోజా) జలసంధిలో చైనా కాల్పులు సాగించటం కిరాతికమనీ, అశాంతికి చర్యలనీ అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ డలెస్ ఇంకా సారతీవ్రంగా విమర్శించారు. సైనిక ప్రయోజనాలు సాధించేందుకు కాకుండా, వూరికే జనులను చంపటమే పరమావధిగాగల ఈ చర్య శాలా క్రూరమైనదిగా ఆయనన్నారు.

మరో 960 మంది [illegible]

జోహాన్‌బర్గ్, అక్టోబరు 28: దక్షిణాఫ్రికా ప్రభుత్వం అనుసరిస్తున్న జాతి విచక్షణ విధానానికి నిరసన తెలుపుతూ, పురవీధులలో ప్రదర్శనలు జరిపిన 900 మంది ఆఫ్రికా స్త్రీలను అరెస్టుచేశారు. నిన్న ఆరువందలమంది స్త్రీలు జట్టుగా వచ్చి అరెస్టు అయినారు.

వీరిలో కొందరు చంటిపిల్లలను బుజాన వేసుకొని వచ్చారు.

జొహాంటెయిన్ (ఆరంజ్ ఫ్రీస్టేట్), అక్టోబర్ 28 రిపబ్లిక్ పరిగా పనిచేస్తుందని నమ్మకం కలిగేవరకు, ప్రభుత్వం, రిపబ్లిక్ సెలకొల్పదని దక్షిణాఫ్రికా ప్రధాని డాక్టర్ హెన్‌డ్రిక్ వెర్వోర్డ్ పల్లడించారు.

రు 22½ లక్షల కరెన్సీ నోట్ల స్వాధీనం

ఐరోపా రేవులకు వెళ్లనున్న మోటారు కార్లనుంచి

బొంబాయి, అక్టోబరు 28: ఐరోపా రేవులకు నౌకలలో పంపించడానికి సిద్ధంచేసిన రెండు మోటారుకార్ల నుంచి రు 22,50,000 కరెన్సీనోట్లను బొంబాయిలోని కస్టమ్స్ అధికారులు ఇవ్వాళ స్వాధీనం చేసుకున్నారు. మోటారు మెకానిక్కుల సహాయంతో బల్లార్డ్ ఎస్టేట్‌లోని ఒక గారేజిలో ఈ రెండు మోటారుకార్లలోని లోపలిభాగాలను కస్టమ్స్ అధికారులు విడదీయగా, ఎవరికీ కనిపించకుండా ఏర్పాటుచేసిన భాగాలనుంచి వందరూపాయలనోట్ల కట్టలు బయల్పడినవి.

కరెన్సీనోటనుఅక్రమంగా చేరవేయడానికి యత్నించిన నేరాలలో ఇదే పెద్దదని అంటున్నారు. అక్రమంగా తీసుకువచ్చి ఇటీవల భారతదేశంలో అమ్మిన బంగారం తాలూకు డబ్బు ఇది అని అనుమానిస్తున్నారు.

ఐరోపా దేశాలనుంచి అక్రమంగా బంగారం రవాణాచేసే జటు ఒకటి ఒకనౌకనిండా భారతదేశపు కరెన్సీ నోట్లను ఐరోపా దేశాలకు చేరవేయ[illegible] రెండు జటల కిందట కస్టమ్స్ అధికారులకూ, కేంద్ర రెవెన్యూ రహస్య పరిశోధనశాఖకూ తెలియ[illegible] కస్టమ్స్ కోటను అక్రమంగా చేరవేసేందుకని విదేశాలనుంచి వచ్చిన యాత్రికుల కేసులో ఈ జటు వచ్చారని అనుమానిస్తున్నారు. ఎవరో విదేశాల యాత్రికులు ఈ రెండు కారులనూ ఇటలీ, ఫ్రాన్సు దేశాలలోని రేవులకు నౌకలలో పంపించడానికి సిద్ధంచేయగా కస్టమ్స్ అధికారులు రెండు మోటారుకార్లనూ పోదా చేశారు. కానీ, అక్రమంగా రవాణా చేయదలచినదేమీ వాటిలో కనిపించలేదు. ఆతరువాత ఆ యాత్రికులు ప్రయాణం కొనసాగించడానికి అనుమతించారు. కానీ, మోటారుకార్లను మాత్రం ఒక గారేజీలో అటకెట్టారు. ఆ తరువాతి దర్యాప్తులు జరిగినవి. మోటారుకార్లను విడదీశారు. వందరూపాయలనోట కట్టలు బయల్పడినవి. ఇంకా రెండు మోటారుకార్లనుకూడా కస్టమ్స్ అధికారులు అటకెక్కించారట. వాటిని ఇంకా పోదా చేయవలసి ఉన్నది. ఈ మోటారుకార్లను విదేశాలకు నౌకలలో పంపించడానికి సిద్ధం చేసినవారి పేర్లను కస్టమ్స్ అధికారులు వెలడి చేయలేదు. ఎవరికీ పంపించాలని ఉద్దేశించినదీకూడా చెప్పలేదు.



విశాఖపట్టణంలో అతివృష్టివల్ల కలిగిన వీధిధ్వంసం: రేవు సమీపంలో రహదారి కోతబడి అడుగువున్న గొట్టాలు బయటపడ్డాయి.



రేవు సమీపంలోని ఖిలాయి ఉప్కు డబ్బాబద్ధ రసాతెగిపోయి రైలుపట్టాలు మెలి తిరిగిపోయినవి.

రోసమ్మా పున్నూస్ నిరశన దీక్ష

కేరళతోట యజమానులు వైఖరికి నిరసన

తిరువేండ్ర అక్టోబరు 28: కమ్యూనిస్టుల అధ్వర్యంలోని 'దేవికాళంతోట కార్మికుల సంఘం' అధ్యక్షురాలు శాసన సభ్యురాలు ఆయిన శ్రీమతి రోసమ్మా పున్నూస్ ముప్పూరలో ఆంగేయుల యజమాన్యంలోని పెన్నీ దేవస్ కంపెనీ కార్యాలయం [illegible] యీ పాయంత్రం నిరాహార దీక్ష ప్రారంభించారు. కార్మిక [illegible] పరిష్కరించటంలో యీ జ[illegible] అవలంబిస్తున్న [illegible] ప్రారంభించారని [illegible] సమాచారాన్ని బట్టి తెలియగలదు.

ఈ ప్రాంతంలో [illegible] యాయులైన కార్మికులు [illegible] యింకా ఎక్కువ లాభం [illegible] కోరుతు యీ నెల 4 నుంచి [illegible] చేస్తున్నారు.

పాకిస్తాన్‌లో అమెరికా పద్ధతి ప్రభుత్వం

ప్రధానమంత్రిగిరీ రద్దు: అధికారం అధ్యక్షునిపరం

కరాచీ, అక్టోబరు 28: పాకిస్తాన్‌లో జనరల్ ఆయూబ్ ఖాన్ అమెరికా పద్ధతి ప్రభుత్వాన్ని నెలకొల్పారు. అయితే ఇక్కడ అమెరికాలోలాగా కార్యదర్శుల పేరుతోగాక, ప్రభుత్వంలో సభ్యులు మంత్రుల పేరనే బరగుతూ వుంటారు. ప్రధాన మంత్రిగిరీ అంటూ వుండదు. దాన్ని దేశాధ్యక్షుడు జనరల్ ఆయూబ్ ఖాన్ రద్దుచేసివేశారు.

ఈ రకమైన ప్రభుత్వంలో మంత్రులను అధ్యక్షుడే నియమిస్తారు. ఆయనకు వారంటే ఎంతకాలం ఇష్టం వుంటుందో, అంతకాలం వారిని అధికారంలో వుంచవచ్చు. ఇష్టంలేని రోజున వారిని తీసివేసి ఇంకొకర్లను పేరుకుంటారు. ఈ ఏర్పాటును అనుసరించి జనరల్ ఆయూబ్ ఖాన్ 8 మంది మంత్రులతో తన ప్రభుత్వాన్ని నిర్మించారు. ఇందులో అంతా, మొన్న శ్రీ మీర్జా దగ్గర ప్రమాణాన్ని స్వీకరించిన మంత్రులే వున్నారు అయితే విరిచేత కొత్త దేశాధ్యక్షుడు, కొత్తగా ప్రమాణాలు చేయించారు.

ఈ మంత్రులు దేశాధ్యక్షునికి పరిపాలనా వ్యవహారాలలో సలహా ఇస్తూ వుంటారు. ఈ మంత్రులలో పెద్ద లెఫ్టినెంట్ కర్నల్ మొహమ్మద్ ఆజంఖాన్.

జనరల్ ఆయూబ్ ఖాన్ నేడు ఈ కొత్త మంత్రులనేగాక, కొత్త సైనిక పాలకులను గూడా నియమించారు. పాకిస్తాన్ త్రివిధ బలాల అధిపతులను- (1) జనరల్ మూసా, (2) వైస్-అడ్మిరల్ పాంధూరీ, (2) ఎయిర్-వైస్-మార్షల్ అస్గర్ ఖాన్‌లను ఉపసైనిక పరిపాలకులను నియమించారు.

పాకిస్తాన్ ప్రధాన కార్యదర్శి శ్రీ అజీజ్ అహమ్మద్‌ను ఉపప్రముఖ సైనిక పాలకత్వంనుంచి తొలగించివట్లు ముందు ఒక వార్త వచ్చింది గాని, తర్వాత అది నిజంకాదని, ఆయన ఆ పదవిని నిర్వహిస్తూనే వుంటారని ఒక ప్రకటన వెలువడింది.

ఇప్పుడు పాకిస్తాన్‌లో మీర్జా-ఆయూబ్ ఖాన్‌ల ద్వంద్వ ప్రభుత్వం అంతమైపోయింది. ఒక్క జనరల్ ఆయూబ్ ఖాన్ సర్వాధికారం క్రిందనే దేశం వచ్చేసింది. ఇందువల్ల దేశం బాగుపడగలదని "ఈవినింగ్ న్యూస్" అనే కరాచీ పత్రిక ఒక సంపాదకీయం వ్రాసింది.

వస్తువుల ధరలపై త్వరలో కంట్రోళ్లు

ఈ ప్రభుత్వం ఏర్పాటైన అనంతరం మాట్లాడుతూ, జనరల్ ఆయూబ్ ఖాన్ తాను, దేశంలో కొన్ని కొన్ని ముఖ్యమైన వస్తువుల ధరలపై కంట్రోళ్లను విధించడాన్ని గూర్చి ఆలోచిస్తున్నామని తెలియజేశారు. ఈ విషయాన్ని గూర్చి వర్తకులతోను, పరిశ్రమల యజమానులతో సంప్రదించామని, దేశం యొక్క క్షేమంకోసం ప్రభుత్వంతో కలిసి పనిచెయ్యడానికి వారు అంగీకరించారని గూడా ఆయన తెలియజేశారు.

ఖుర్రోకు రెండోసారి జామీను నిరాకరణ

పాకిస్తాన్‌లో సైనిక పాలనం ఏర్పడగానే అరెస్టు చేయబడిన శ్రీ ఖుర్రో (ప్రభృతి కొంతమంది పెద్దలను [illegible] మీద వదలిపెట్టడానికి కరాచీ [illegible] న్యాయమూర్తి నిరాకరించారు. అది వరకుగూడా ఇటువంటి ప్రయత్నం ఒకటి జరిగింది గాని, అప్పుడు గూడా, అది నిరాకరించబడింది. ఖుర్రోను వదిలి పెడితే ప్రమాదం గాబట్టి, ఈ జామీను అభ్యర్థనను తిరస్కరించి వలసిందిగా ప్రభుత్వ న్యాయవాది కోరారు. న్యాయమూర్తి నిరాకరించారు.

బర్మాలో నీవిన్ ప్రధాన మంత్రిత్వం

పార్లమెంటు ఆమోదం: ఉనూ రాజీనామా

రంగూన్, అక్టోబరు 28: జనరల్ నీవిన్‌ను ప్రధాన మంత్రిగా బర్మా పార్లమెంటు ఆమోదించి, ఆయన ప్రధానిత్వాన్ని అమోదించవలసిందిగా దేశాధ్యక్షుణ్ణి కోరింది.

రేపు ఈయన ప్రమాణ స్వీకారం చేస్తారు. తక్కిన మంత్రుల ప్రమాణ స్వీకారంగూడా అప్పుడే జరుగుతుంది.

ఈ ప్రభుత్వం ఆరు నెలలపాటు అధికారంలో వుంటుంది. దేశంలో శాంతి భద్రతలను కాపాడటం, ఎన్నికలు జరపడం ఈ ప్రభుత్వం ప్రధానంగా నిర్వహించే కార్యాలు.

పార్లమెంటులో నేడు ఉనూ పార్టీవారు, ఉబాస్వే పార్టీవారు డా॥ ఉమాంగ్ పార్టీవారు జనరల్ నీవిన్ పేరును ప్రధానమంత్రి పదవికి సూచించారు. పార్లమెంటు ఏకగ్రీవంగా ఆ సూచనను ఆమోదించింది.

ఈ పని జరిగే ముందు శ్రీ ఉను పార్లమెంటులో తన రాజీనామా ప్రకటించారు. 1947 జులైనుంచి ఇప్పటిదాకా ఈయన, మధ్య కొంతవ్యవధితో, ఈ

(2 వ పేజీ చూడుడు)

రష్యా అణుశాస్త్రజ్ఞులకు ఫిజిక్సులో నోబెల్ బహుమతి

రసాయనిక శాస్త్రంలో బ్రిటిష్ శాస్త్రజ్ఞునికి బహూకరణ

స్టాక్‌హోమ్, అక్టోబర్ 28: స్వీడన్ విజ్ఞాన శాస్త్ర పరిషత్తు, భౌతికశాస్త్రంలో యిచ్చే నోబెల్ బహుమానాన్ని, ముగ్గురు రష్యా అణు శాస్త్రజ్ఞులకు బహూకరించారు. రసాయనిక శాస్త్ర బహుమతిని బ్రిటిష్ శాస్త్రజ్ఞుడు డాక్టర్ ఫ్రెడరిక్ శాంగర్‌కు యిచ్చారు.

పదారంగుండా కీర్తికాంక్షల సంచలన సమస్యలపై రష్యా అణుశాస్త్రజ్ఞులు జరిపిన కృషికీ, యీ బహుమతి లభించింది.

ఈ ముగురు శాస్త్రజ్ఞులు, డాక్టర్ పి. ఏ. చెరనికోవ్, ఆర్ యా ఐ. యమ్. ఫ్రాంక్, శ్రీ ఇగార్ టామ్. వీరు ముగురు మాస్కోలోని రష్యా విజ్ఞానశాస్త్రాల పరిషత్తులో, భౌతిక శాస్త్రసంస్థలో పరిశోధన చేస్తున్నారు.

చెరెడ్‌కోవ్ ఇథేరును కనిపెట్టి, భౌతికీకరించినందుకు గాను, యీ నోబెల్ బహుమతియిస్తున్నట్టు స్వీడన్ సంస్థ ప్రకటించింది.

'మానవ శరీరంలో రోగం, ఎట్లా ప్రవేశిస్తుంది?' అనే అంశంపై శాస్త్రాన్ని ఒకఆదుగుముందుకు నడిపించినందుకు, బ్రిటిష్ శాస్త్రజ్ఞుడు డాక్టర్ ఫ్రెడరిక్ శాంగర్, (కేంబ్రిడ్జి) రసాయనికి శాస్త్రబహుమతిని పాధించారు.

ఇన్‌సులిన్ రేణువులో 779 అణువులు ఉన్నట్లు వీరు కనుగొన్నారు.

పాస్టర్‌నెక్ బహిష్కరణ

మాస్కో, అక్టోబరు 28: 'డాక్టర్ ఝివాగో' అనే నవల వ్రాసి సాహిత్యంలో నోబెల్ బహుమానాన్ని గెలుపొందిన సోవియట్ రచయిత బోరిస్ పాస్టర్‌నక్‌ను రష్యా రచయితల సంఘంనుంచి తొలగించి "సోవియట్ రచయిత" అనే బిరుదును గూడా తీసివేసినట్లు సోవియట్ వార్తాసంస్థ టాస్ ప్రకటించింది. శ్రీ పాస్టర్‌నక్ తమ నవలను పశ్చిమ యూరప్‌లో ప్రకటించారు.

నిరాయుధీకరణం వ్యవహారం

రాజకీయ సంఘంలో చర్చ పరిసమాప్తి

సమితి, అక్టోబరు 28: నిరాయుధీకరణ వ్యవహారాన్ని గూర్చి, అణ్వస్త్ర పరీక్షలనుగూర్చి 20 రోజులుగా సమితి రాజకీయ సంఘంలో జరుగుతున్న చర్చలు నేటితో ముగింపుకువచ్చాయి.

రష్యా వైఖరిలోగాని, అమెరికా వైఖరిలోగాని, ఈ చర్చల ఫలితంగా ఎటువంటిమార్పు రాలేదు. ఇప్పుడు ఇక ఈ సంఘంముందువున్న అన్ని తీర్మానాలమీద రేపు చర్చ, ఓటింగు జరుగుతాయని సంఘం అధ్యక్షుడు డా॥ విక్యూల్ రాఫియల్ ఉరాక్వియా ప్రకటించారు. కాని, ఈ వ్యవహారంలో ఏదో ఒక పరిష్కారమార్గాన్ని కనుగొనడానికి ఇంకా ప్రయత్నాలు సాగుతున్నాయని గనుక, చర్చను, ఓటింగును కొంతఆలస్యం చెయ్యాలని భారతి ప్రతినిధి శ్రీ ఆర్ రి లాల్ సూచించగా, సభవారు అందుకు ఆమోదించారు. అందువల్ల ఈచర్చలు, ఓటింగులు రేపుమధ్యాహ్నం సాగుతాయి.

(మరికొన్ని వార్తలు 2 వ పేజీలో)

శ్రీ నీలం సంజీవరెడ్డి రాక

మద్రాస్, అక్టోబరు 29: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, రెవెన్యూమంత్రి కళా వెంకట్రావు తిరువేండ్రంనుంచి నిన్న రాత్రి వచ్చారు

కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్
అమలాపురోడ్ - గుంటూరు (ఆంధ్రప్రదేశ్)
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వములచే B.E. or B. Sc (Eng) డిగ్రీలకు సమానముగ రికగ్నైజ్ కాబడిన A. M. I. E పరీక్షలకు, అనుభవము, గొప్ప విద్యార్థులు కలిగిన ఇంజనీర్లు, ప్రొఫెసర్లు, లెక్చరర్లచే INTER, B.A; B.Sc విద్యార్థులకు యూడుసంవత్సరములకొర్సు (INTERMEDIATE PART III M. P. C తో Pass అయివుండాలి.) ఫిజియానిర్మాణ. మాథమాటిక్స్, ఫిజికల్ సైన్సుతో ప్యాసయినవారికి కాలుగు సంవత్సరముల కోర్సులు. సెప్టంబరు సెకను 6-11-1958 నుండి ప్రారంభము. ప్రాస్పెక్టసు అడ్మిషను ఫారమునకు ఒక రూపాయి మనియార్డరు పంపవలెను. తాతినేని సూర్యనారాయణరావు, C. E; A.M.I. E (IND) ప్రిన్సిపాల్.

పంచబాణ కల్ప
సువర్ణమిశ్రితము. నిస్సత్తువ, నరములబలహీనత, దడి, బ్లడ్ ప్రజర్, వాతర క్తము, ఆయాసము, మధుమేహము మొదలగు అన్ని వ్యాధులనుహరించును. రక్త వృద్ధిని, గుండెకు బలమును యిచ్చును. మూత్రదోషములను హరించును. ఆయుర్వేద పద్ధతులపై శాస్త్రీయముగా తయారుకాబడినది. 20 రోజుల మందు 40 పొట్లములు. రు. 15-0-0; వి. పి. 1-0-0.
"అన్ని ఆయుర్వేద ఇంజక్షన్లు ఔషధములు దొరకును. - కేటలాగు ఉచితము."
ఇండియన్ మెడిసన్ హౌస్, విజయవాడ-2; ఫోన్: 818

గంటల పంచాంగం

విలంబనామసం॥ఆశ్వీయుజ బ॥ తృతీయ
1958 సం॥ అక్టోబరు 30 గురువారం
శు॥ తృతీయ రా 4.17 కృత్తిక 3.54
వర్జ్యం రా 2 35 ల 4 21 సు.
బ॥ చతుర్థి అక్టోబరు 31 శుక్రవారం
శు॥ చతుర్థి రా 6.0 రోహిణి 11.25
వర్జ్యం 17.31 ల 19.15 సు.

ఆంధ్రపత్రిక
ఉదయించిన దినకరించిన
కవకవల యుప్రియము తన మనంజన కగు దా
నా ...లను పని పీడుకుని!
కరాయణము పరమదర్శపథముల పెల్లన్
(మహాభారతము
విలంబనామసం॥ఆశ్వీయుజ బ॥ తృతీయ
గురువారం.

ఉష్ణుడి పోలీసు బలం

అది నదీ జలాల పంపిణీ సమస్యే కావచ్చు; అల్పసంఖ్యాక భాషావర్గాల రక్షణ విషయమే కావచ్చు; సమిష్టి శ్రేయస్సాధనకు అత్యవసరంగా అమలుకావలసిన అభివృద్ధి కార్యక్రమాలపమే కావచ్చు; ప్రజల జీవన్మరణాలకు సంబంధించిన ఆహారధాన్యాల పంపకమే కావచ్చు; లేదా, ప్రాదేశిక శాంతిభద్రతల రక్షణవ్యవహారమే కావచ్చు—కోట్ల కొలదీ ధనం వెచ్చించి నిర్ణీత కార్యక్రమం ప్రకారం అభివృద్ధి ప్రణాళికలను అమలుజరుపుకుంటున్న సమయంలో ఈ విధంగా అనేక రకాల జటిలసమస్యలు ఉత్పన్నంకావడం సహజం. ఎప్పటికప్పుడు ఈ సమస్యలను పరస్పర సమాలోచనల ద్వారా పరిష్కరించుకోవడం మేలైనదే అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజల శ్రేయస్సు ఆధారపడి వుంటవి. లేనిపక్షంలో జాతి పురోగతికే అడుగడుగునా అంతరాయాలు ఏర్పడే ప్రమాదం వున్నది. ఈ ప్రమాదాల నివారణకే కేంద్ర ప్రభుత్వం సువిశాలమైన భాషారాష్ట్రాల నిర్మాణంతో పాటు కొన్ని రాష్ట్రాలను చేర్చి ప్రాంతీయ మండలులనుకూడా స్థాపించింది. ఈ విధంగా అవతరించిందే ఆంధ్రప్రదేశ్, మద్రాసు, మైసూరు, కేరళ రాష్ట్రాలతో కూడిన దక్షిణ ప్రాంతీయ మండలి.

శ్రీ గోవిందవల్లభపంత్ సమక్షంలో మొన్న మండలి చతుర్థ సమావేశం జరిగినప్పుడు, మద్రాసు కేరళ మంత్రులు ఒక క్లిష్టమైన నీటిపంపిణీ తగాదాను సామరస్యంతో సులభంగా తేల్చుకోగలిగారంటే ఇలాంటి ప్రాంతీయమండలుల ప్రాధాన్యం గ్రహించవచ్చు. దక్షిణ ప్రాంతీయమండలి గత సమావేశాలలో అపరిష్కృతంగావదిలివేసిన మరొక ముఖ్య సమస్యను కూడా ఇప్పుడుపరిష్కరించింది. ఆంధ్ర, మద్రాసు, మైసూరు రాష్ట్రాలకు ఉమ్మడి రిజర్వు పోలీసుదళం ఏర్పడాలన్నదే ఈ నిర్ణయం. దక్షిణమండలిలో సభ్యత్వం వున్న నాల్గురాష్ట్రాలకూ కలసి ఏర్పడవలసిన ఈ ఉమ్మడిపోలీసుదళ నిర్మాణంలో కేరళ రాష్ట్రం చేరలేదు. ప్రస్తుతానికి చేరడం లేదని మాత్రమే వార్తలు తెలియజేస్తున్నవి. ఉత్తరోత్తరా ఏనాడు చేరుతుందో, లేదో, ఆ రాష్ట్రపాలకుల ఉద్దేశాలేమిటో వ్యక్తపడడంలేదు. ఉమ్మడి రిజర్వు పోలీసుబల నిర్మాణంవల్ల చేకూరే ప్రయోజనమేమిటో విడమర్చి చెప్పవలసిన పనిలేదు. లోగడ ఏర్పడిన అవసర సంవర్యాలలో ఆంధ్ర రిజర్వుపోలీసు దళాన్ని మద్రాసు ప్రభుత్వం సవిధంగా ఉపయోగించుకున్నదీ అందరికీ తెలిసినసంగతే. ఉమ్మడి పోలీసు బల ప్రయోజనాన్ని కేరళరాష్ట్రం కూడా గ్రహించి త్వరలోనే తదనుగుణమైన నిర్ణయానికి వస్తుందని ఆశిస్తున్నాము.

ఖాన్‌సాహెబ్ హత్యా నేరం

అల్లామామ్మద్‌కు నిర్దోషి అని జూరర్ల అభిప్రాయం

లాహోరు, అక్టోబరు 28: ఖాన్ సాహెబ్‌ను హత్య చెయ్యాలని ఖాన్ కౌసర్ నాయుడు అల్లామామ్మద్‌కు కుట్రచెయ్యలేదని ఈ అభియోగం విచారణసందర్భంలో జూరరు నలుగురూ అభిప్రాయం ఇచ్చారు. డాక్టరు ఖాన్ సాహెబ్‌ను అల్లామామ్మద్ హత్యచేశాడని జూరరు నిర్ణయించారు. సెషన్సుజడ్జి విచారణ ఇవాళ్ళే పూర్తి అయినది. నవంబరు 17 వ తేదిన తీర్పు వెలువడుతుంది.

తనకోసరకు ఇంటోఉండగా డాక్టరు ఖాన్ సాహెబ్‌ను మే 9 న ఎవరో హత్యచేశారు. హత్యచేసి, పారిపోవడానికి యత్నిస్తూండగా అల్లామామ్మద్‌ను పోలీసులు పట్టుకున్నారు. ఈ హత్యాసందర్భంలో కుట్రచేశారనే ఆరోపణపై అతనితోబాటు ఖాన్ కౌసర్ నాయుడు అల్లామామ్మద్‌కునీ, అతని నలుగురు అనుయాయులనూ పోలీసులు అరెస్టుచేశారు. వారిలో ఒకరు అప్రూవరుగామారారు. మిగతా ఖాన్ కౌసర్‌ను నిర్దోషులుగా కిందికోర్టు వదలిపెట్టింది. అల్లామామ్మద్‌కుని సెషన్సు విచారణకు పంపించారు.

మీర్జా నిష్క్రమణతో ప్రజల హర్షం

పాతిమా జిన్నా ప్రకటన

లాహోర్, అక్టోబరు 29: మేజర్ జనరల్ ఇస్కందర్ మీర్జా రాజకీయ రంగం నుంచి నిష్క్రమించడంతో ప్రజలకు పెద్ద బరువు తొలగిపోయినట్లున్నదని కుమారి ఫాతిమాజిన్నా నేడొక ప్రకటన చేశారు.

జనరల్ మీర్జా రాజ్యాధిపతిగా వున్న మూడేండ్లలో దేశ రాజకీయాలు కొంటున్న ఏ ఒక్క సమస్యనూ పరిష్కరించ లేకపోయారనీ, పైగా, ఆహార్యత, అవినీతిలోలుల అధికమైపోయి, దేశం రాజకీయంగానూ, ఆర్థికంగానూ మరింత అధోగతిపాలయిందనీ ఆమె అన్నారు.

కుమారి ఫాతిమా జిన్నా కే. శే. మహమ్మదాలీ జిన్నా చెల్లెలన్న సంగతి తెలిసిందే.

కోమింటాంగ్‌వారిపై ఇండోనీషియా చర్య

సమితికి నివేదించేందుకు పార్లమెంటు ఆమోదం

జకార్తా, అక్టోబరు 28: జాతీయ చైనా వారిపై, ఇండోనీషియా ప్రభుత్వం యిటీవల జరిపిన చర్యలను ఐక్యరాజ్య సమితికి నివేదించాలని కోరుతూ, కోమింటాంగ్ చైనా పార్లమెంటు యివాళ ఏకగ్రీవంగా తీర్మానించింది.

ఈ చర్యలకు యిదివరకే కొనసాగించటం మూలంగా తటస్థించే పరిణామంకు ఇండోనీషియా యే బాధ్యత వహించవలసి ఉంటుందని, పార్లమెంటులోని విదేశాంగ వ్యవహారాలశాఖ ప్రతినిధి శ్రీ చెకే మా ఈ హెచ్చరించారు.

ఇండోనీషియా చర్యవల్ల 20 లక్షల మంది చైనీయుల హక్కులు, ప్రయోజనాలు దెబ్బతిన్నాయన్నారు.

ఢిల్లీకి పాకిస్తాన్ యాత్రికుల రాక

న్యూఢిల్లీ, అక్టోబరు 28: హజరత్ కాజాసాహెబ్ ఉర్సు 658 'ఉర్సు' లో పాలుగొనేందుకు 150 మంది పాకిస్తాన్ యాత్రికులు ఇవాళ ఇక్కడికువచ్చారు. ఈ ఉర్సు అక్టోబరు 31 న ప్రారంభమై మూడురోజులపాటు జరుగుతుంది. కేంద్ర వ్యవసాయ మంత్రి శ్రీ మెహర్ చంద్ ఖన్నా ప్రారంభోత్సవం చేస్తారు.

ఢిల్లీ విశ్వవిద్యాలయం సంగీత కళాశాల

న్యూఢిల్లీ, అక్టోబరు 28: ఢిల్లీ విశ్వవిద్యాలయం వచ్చే యేడాదినుంచి ఒక సంగీత కళాశాలను నిర్వహించబోతున్నది. ఈ కళాశాల నెలకొల్పటానికి సుమారు 20 లక్షల రూపాయలు అవుతుందని అంచనా వేశారు. ఈ సంగతిని విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు తెలియజేశారు.

ఈ కళాశాలలో ప్రాచ్యపాశ్చాత్య సంగీతాలు రెండూ నేర్పుతారు.

తాయ్‌పే, అక్టోబరు 28: కమ్యూనిస్టు చైనా సైనికులు క్విమూయ్ ద్వీపంవారి మీదికి బాంబులు కురిపించకుండా కొత్తగుళ్లు జరిపారు.

పరిశ్రమల నిర్వహణలో కార్మికులకు భాగస్వామ్యం

సరిగా ఇవ్వడంలేదని శ్రీనందా అసంతృప్తి

బొంబాయి, అక్టోబరు 28: పరిశ్రమల నిర్వహణలో కార్మికులకు భాగస్వామ్యం ఇచ్చే కృషి అంత సంతృప్తికరంగా జరగడంలేదని భారతప్రభుత్వ కార్మికశాఖమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా అన్నారు.

కార్మిక స్థాయీ సంఘం 17 వ సమావేశంలో ప్రసంగిస్తూ పరిశ్రమలలో కార్మికులకు యజమానులు సక్రమ భాగస్వామ్యం ఇచ్చేనే పరిశ్రమలు ప్రశాంతంగా చిరకాలం పనిచెయ్యడానికి అవసరమైన ప్రాతిపదిక ఏర్పడుతుందని తన గట్టినమ్మకం అని కేంద్ర కార్మికశాఖ మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా చెప్పారు. ఈ సందర్భంలో తగినంత కృషి సంతృప్తికరంగా జరగటంలేదు కనుక ఈ సమస్యపై తన వైఖరిని మళ్ళీ వివరించ దల్చుకున్నారని కూడా శ్రీ నందా చెప్పారు. ఇంకా ఇట్లా వివరించారు: జనవరిలో ఈ సమస్యపై సదస్సు జరిగింది. ఈ పథకాన్ని అమలు జరుపుతాం అని 80 పారిశ్రామిక సంస్థలు తమంతటతాము అన్నవి, కానీ అందులో మూడోవంతు సంస్థలు మాత్రమే ఈ పథకాన్ని అమలు జరిపినవి. పరిశ్రమల నిర్వహణకు ఉమ్మడి సంఘాలను ఏర్పాటు చేసినవి."

"ఉమ్మడి నిర్వహణ సంఘాలను ఏర్పాటు చెయ్యకుండా ఆలస్యం ఎందుకు చేస్తున్నారో సంజాయిషీ చెప్పవలసినదిగా ఈ సిద్ధాంతాన్ని తమంతటతాము ఆమోదించిన పారిశ్రామిక సంస్థలను స్థాయీ సంఘం కోరినది."

"పరిశ్రమల నిర్వహణలో కార్మికులకు భాగస్వామ్యం ఇచ్చేటట్టు చేయాలనే పట్టుదలను నా విజ్ఞప్తిపై కార్మికులు విరమించుకున్నారు. యజమానులకూ, కార్మికులకూ మధ్య ఈ కొత్త సంబంధాలను రూపొందించడం ద్వారా ప్రభుత్వం సాధించ దలచినది కేవలం పరిశ్రమలలో తగాదాలు జరగకుండా చూడడం మాత్రమేకాదు; ఇంకా ఎక్కువ వస్తువులను తయారు చేసి, దేశంలో ఆర్థిక నీతికరులు ఇంకా ఇంకా భాగుపడేటట్టు చెయ్యాలనీ, అందుకు అనుగుణంగా పరిశ్రమల నిర్వహణలో కార్మికులు నిర్మాణాత్మక కృషి చెయ్యాలని ప్రభుత్వం ఉద్దేశం."

[illegible] సంబంధంగల కొంతమంది వ్యక్తులు ప్రాయోపవేశాలూ, సత్యాగ్రహాల వంటివిచేసి ధోరణిపట్ల శ్రీ నందా ఆందోళన ప్రకటించి ఇట్లా అన్నారు: "ఇటువంటి ఎత్తులు ఒకరం ఒకడికనీ, ప్రత్యక్ష చర్యఅనీ, ఆ ప్రత్యక్షచర్య అనేది క్రమశిక్షణ నిబంధనలకు విరుద్ధమనీ నా అభిప్రాయం. ఈ ఎత్తులనే ఇంకా కొనసాగిస్తే కిందటి రెండుదశాబ్దాలలో రూపొందించుకున్న, ప్రశాంతంగా వివాదాలను పరిష్కరించుకొనే పద్ధతికి తూరుపురావచ్చు."

చిన్న చిన్నతగాదాల కారణంగా నూటి మాటికీ వ్యాయస్థానాలకువెళ్ళే ధోరణిని మంత్రి నిరసించి, యజమానులూ, కార్మికులుకూడా ఈ పద్ధతిని మానివెయ్యాలన్నారు. ఇతర పద్ధతులలో పరిష్కరించడానికి వీలుకాని ప్రధాన సమస్యలను మాత్రమే న్యాయస్థానాల పరిశీలనకు తీసుకు వెళ్లాలన్నారు. ఈ పద్ధతి విఫలంఅయితే పారిశ్రామిక సంబంధాలపట్ల మనవైఖరిని పునఃపరిశీలన చేసుకోడం అవసరం అవుతుందన్నారు. ఇంకా ఇట్లా చెప్పారు: "ఇప్పటివరకే అమలులో ఉన్నంతకాలమూ అందులోని కట్టుబాట్లతో సహా అన్ని నిబంధనలనూ అక్షరాలా పాటించితీరాలి. ద్విముఖవైఖరి పనికిరాదు. సమిష్టి సమాలోచనల ద్వారా, అవి విఫలమైతే న్యాయస్థానాల నిర్ణయంద్వారా రాజీమార్గాలనురూపొందించిదండ్రపస్తుతంమన పారిశ్రామిక విధానంమందుకోడగాపనిచెయ్యడం, పెద్దపెటున ప్రదర్శనలు జరపడం, నిరశన దీక్షలవంటి ఒకతీడి పద్ధతులకు ఇప్పటి ఏర్పాట్లలో చోటులేదు."

"ప్రశాంతి పరిష్కారానికి అవరోధం కలిపిస్తున్నారనే కారణానికో కటు బాట్లను ఉల్లంఘిస్తున్నారనో ఒక్కొక్క వివాదంలో కలిపించుకోవలసినదిగా ఎవరో ఒకరు నన్ను అడుగుతున్నారు. అట్లా కలిపించుకుంటే ప్రయోజనం ఉండే సందర్భాలలో చేతనైన కృషి చెయ్యడానికి నేను ఎప్పుడూ సిద్ధమే. అయితే ఐదు ఓరకం ప్రత్యక్షచర్య తీసుకుంటాం అని బెదిరించి, ఆ తరువాత నావద్దకు రావడంమాత్రం నన్ను ఇరుకున పెట్టడమే అవుతుంది. అటువంటి సందర్భాలలో చేయగలిగే క్షమా ఉండదు."

"మన దేశంలో భవిష్యత్తులో పారిశ్రామిక సంబంధాల సందిగ్ధాలలో మేఅభిప్రాయంలో జరిగిన సెనిటల్ పథరూపొందించిన కట్టుబాట్ల నిబంధనలను మార్గదర్శకం కాగలవు. ఈ నిబంధనలను అమలుజరిపే సందిగ్ధాలలో పరిపాలనా నిర్వహణ ఏర్పాట్లుచేసి, వీటిని ఉల్లంఘించే సందర్భాలను తెలియచెయ్యడానికి త్రైపాక్షిక సంఘాలను ఏర్పాటుచేయవలసినదిగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరడం జరిగింది. కేంద్రప్రభుత్వం చేయవలసిన యేర్పాటు చేసినది; చాలా రాష్ట్రాలు కూడా చేసినవి; ఇతర రాష్ట్రాలలో త్వరలో జరుగుతవని ఆశిస్తున్నాను."

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులూ, అఖిలభారత పారిశ్రామిక సంస్థల యజమానుల సమాఖ్య ప్రతినిధులూ, అఖిలభారత ఉత్పత్తిదారుల సంఘం ప్రతినిధులూ, భారతజాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు ప్రతినిధులూ, హింద్ మజ్దూర్ సభ ప్రతినిధులూ, అఖిలభారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు ప్రతినిధులూ ఈ సమావేశంలో పాల్గొన్నారు.

భూమిచుట్టూ రేడియోక్రియాత్మక వలయం

అమెరికా శాస్త్రజ్ఞుని వెల్లడి

బస్సెల్ (పశ్చిమజర్మనీ) అక్టో 27: భూమిచుట్టూ 5600 మైళ్ళమేర రేడియో క్రియాత్మకమైన వలయం ఒకటి ఉన్నట్లు రెండువారాల క్రిందట చంద్రగోళానికి ప్రయోగించిన తొలి అమెరికా రాకెట్ నిరూపించిందని, అమెరికా నావికదళ పరిశోధక కేంద్రానికి చెందిన డాక్టర్ ఆర్ జాస్ట్రో వెల్లడించారు. [illegible] వెల్లింది. మొదటో అంచనా [illegible] దానికంటె, యీ వలయపుకొంచెం దళ చాలా అధికమనీ, 6285 మైళ్ళపై [illegible] ఆరంభ మైనదనీ పరిశోధకులు అన్నారు.

మనుష్యులతో కూడిన ఉపగ్రహాన్ని ప్రయోగించినప్పుడు యీ వలయం వారిని ప్రమాదానికిలోనుచేస్తుందనీ, అయితే ఒకరూపరి మందము గల సీసపు కవచాలనుధరిసే యీ పెడద ఉండదనీకూడా డాక్టర్ జాస్ట్రో వివరించారు.

భూమి ఉపరితలానికి 250 మైళ్ళ పైనల వాతావరణం, ఊహించిన దానికంటే 30 రెట్లు ఎక్కువ దట్టంగా ఉన్నదని, అంతరాతీయ అంతరిక్ష శాస్త్రజ్ఞుల సమావేశంలో, యీ సంవత్సరం జరిగిన రాకెట్, ఉపగ్రహాల పరిశోధనను సమీక్షిస్తూ డాక్టర్ జాస్ట్రో వెల్లడిచేశారు.

భూమియొక్క ధృవాలపైగా 320 మైళ్ళ ఎత్తున ఉష్ణోగ్రత 1500-2000 డిగ్రీల సెంటిగ్రేడు ఉన్నట్లు తేలిందన్నారు.

అణ్వస్త్రప్రయోగాల తాత్కాలిక నిలుపుదల

రష్యా వైఖరిపై అమెరికా బ్రిటన్ల విమర్శలు

వాషింగన్, అక్టోబరు 28: ఈమాసం 31-వ తేదీనుంచి ఒక ఏడాదిపాటు అణ్వస్త్ర ప్రయోగాలను నిలిపివేయాలన్న ప్రతిపాదనను సోవియట్ రష్యా తిరస్కరించటం జినీవాలో ఆ రోజు నుంచి జరుగనున్న మూడు రాజ్యాల సంప్రతింపులు సఫలకుయే సాధకాశాలను సన్నగిల చేస్తున్నదని అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ డల్లెస్ అన్నారు. రష్యా కనక ఆరోజు తర్వాతి కూడా ప్రయోగాలు కొనసాగించే టటయితే అమెరికాకూడా అందుకు మళ్ళీ పూనుకొంటుందనీ, తమకు సంబంధించినంతవరకూ జినీవా సంప్రతింపులు మాత్రం జరుగుతూనే ఉంటాయనీ శ్రీ డల్లెస్ పత్రికలవారితో గోష్ఠిలో అన్నారు.

'రష్యా పునరాలోచించాలి'

అణ్వస్త్ర ప్రయోగాల తాత్కాలిక నిలుపుదల విషయంలో రష్యా వహించిన వ్యతిరేక వైఖరి సమాజంగా తమకు చాలా ఆశాభంగం కలిగించిందనీ, రష్యా ఈ విషయమై పునరాలోచన చేస్తుందనీ బ్రిటిష్ విదేశాంగ కార్యాలయం ప్రతినిధి ఒకరు లండన్లో అన్నారు. ప్రయోగాలను నిలుపుదల చేస్తానని మాట ఇవ్వవలసిందిగా తాము ఎన్నడూ రష్యాను కోరలేదనీ, సంప్రదింపులు ప్రారంభమైన తర్వాత ఒక సంవత్సరము పాటు రష్యా ప్రయోగాలు జరపకుండావుంటే తాముకూడా జరపకుండా వుండాలనే తమ వుద్దేశాన్ని మాత్రమే తాము వెలడించారని ఆయన వివరించారు. పోయిట్ ప్రతినిధి నిన్న చేసిన ప్రకటన, ఈ ప్రయోగాల విరమణ విషయమై బ్రిటైనటం ఎంత అవసరమో స్పష్టం చేస్తున్నదనికూడా ఆయన అన్నారు.

అణ్వస్త్ర ప్రయోగాలను పూర్తిగా విరమించాలనే సోవియట్ రష్యా వాదనకూ, తాత్కాలికంగా ఒక నిడాదిమాత్రం నిలుపాలనే పాశ్చాత్య దేశాలవాదనకూ మధ్యమార్గం ఒకటి చూడాలని జపాన్ ప్రతినిధి సమితి రాజకీయ సంఘ సమావేశంలో మాట్లాడుతూ అన్నారు.

బ్రిటన్ కృషి

పార్లమెంటులో రాణి విలిజబెత్ ప్రసంగం

లండన్, అక్టోబరు 28: ఈ తరం వారూ, వచ్చేతరాలవారూ యుద్ధభయం లేకుండా మనగలిగేందుకు వీలున్నదా నిరసిరాతీయ ఒప్పందంతో సంబ్రిటిష్ ప్రభుత్వం కృషి చేస్తూనే వుంటుందని బ్రిటిష్ రాణి ఎలిజబెత్ నేడు పార్లమెంటులో ప్రసంగించారు.

జినీవాలో కొత్తగా ఏడీనప్రారంభం కానున్న సంప్రతింపులు సఫలం కావాలనే ఆకాంక్షను వెల్లడించారు.

రాణి ఇవ్వాళ పార్లమెంటు కొత్త సమావేశంలో ఉపన్యసించారు. వివిధ విషయాలలో బ్రిటిష్ ప్రభుత్వం వహించేవైఖరి ఈ వుపన్యాసంలో స్థూలంగా పేర్కొనబడింది. పశ్చిమ ఆసియాలో ఆ ప్రజల ఆశయాలనూ, అవసరాలనూ పరిగణిస్తూ, అక్కడ విషమ వాతావరణం తొలగించటానికి సమితీ, ఆయా దేశాలూ తీసుకునే చర్యలలో తమ ప్రభుత్వం తోడ్పడుతుందని రాణి అన్నారు. సైప్రస్‌లో జనసమ్మతం జరిగినందుకు చింతి వెల్లడిస్తూ, అక్కడి శాంతి అభివృద్ధులకు అవకాశం కలిగే విధంగా పరిష్కారం సాధించటానికి తమ ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు.

ఈజిప్టు, ఇండోనీషియాల అన్యోన్య సహకారపంథా

నాసర్, జువాండాల సంప్రతింపుల అనంతరం సంయుక్త ప్రకటన

లండన్, అక్టోబరు 28: ఐక్యరాజ్య సమితి, బాండుంగ్ మహాసభ సిద్ధాంతాలు ఆసరాగా, తమ తమ ఆశయాలు సాధించుకోవటానికి ఈజిప్టు ఇండోనీషియాలు అన్యోన్య సన్నిహితసహకారాలతో కృషిచేస్తాయని నేడు ప్రకటించాయి.

ఈజిప్టు అధ్యక్షుడు నాసర్, ఇండోనీషియా ప్రధాని డాక్టరు జువాండా మొన్న కలిసి మాట్లాడుకొన్నారు. సంప్రతింపుల అనంతరం ఉభయులూ సంయుక్తంగా ఒక ప్రకటన చేశారు. అది నేడు ప్రచురింపబడింది. 'అంతరాతీయ సమస్యలనూ, విశేషించి పశ్చిమ, ఆగ్నేయాసియా సమస్యలనూ గురించి చర్చించటమే మా సమావేశం లక్ష్యం. ప్రపంచ శాంతిరక్షణకు, పరిణామాలలో జరిగినతోనూ చెరకుండా స్వతంత్రమైన, ఖచ్చితమైన విదేశాంగ విధానాన్ని అవలంబించటం గురించి, తటస్థ వైఖరిని బలపరచటం గురించీ కూడా మేము చర్చించాము. అన్నిటా, ముఖ్యంగా ఆఫ్రికాలో, పశ్చిమ ఇరియన్లలో సామ్రాజ్యవాదుల వారిభిన్నాల విషయంలో, ఈ ఉద్ధరణ జరగాల్సిన ఆవశ్యకతలు ఒకేరీతిగా వున్నాయి; అని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

'వాసెక్టమీ' శస్త్రచికిత్సకు ప్రోత్సాహం

బెంగుళూరు, అక్టోబరు 28: సంతానోత్పత్తి నిరోధానికి సురక్షితమార్గ మనదగిన 'వాసెక్టమీ' శస్త్రచికిత్స పద్ధతిమందికీ బాగా అందుబాటులో ఉండేటట్లు చేయటానికి మైసూరు ప్రభుత్వం ఒక పథకం మంజూరుచేసింది. ఈ పథకం క్రింద బెంగుళూరు, మైసూరు, బెలాం, తుంగభూరు; ధార్వార్ లలో కొంతమంది ప్రయివేటు డాక్టర్లను ఎంచి, వారు చేసే ఒక్కొక్క ఆపరేషను (శస్త్రచికిత్స)కు 25 రూ॥ చొప్పున సబ్సిడీ ఇస్తారు. ఇటా ఒక యేడాదిపాటు ఇవ్వటమ వుతుంది. పెలకురూ॥ 200 లోపు ఆదాయం ఉన్నవారికి చేసే ఆపరేషనే ఈ పథకం కింకికి వస్తాయి.

ఈ ఆపరేషన్ కావాలనికోరుతున్న దాఖలాలు ఉన్నంతమేరనూ, ప్రభుత్వ ఆస్పత్రులలో వలపినన్న సదుపాయాలు లేనందువల్లనూ ఈ పథకం తియారుచేశారు. ఈ ఆపరేషను పురుషులకే చేస్తారు.

"తక్కువ మొత్తాల నిలవ ఉద్యమాన్ని జయప్రదం చెయ్యండి"

డాక్టరు గోపాలరెడ్డి విజ్ఞప్తి

విజయవాడ, అక్టోబరు 28: తక్కువ మొత్తాలను నిలవచేసే ఉద్యమాన్ని జయప్రదం చేసే కృషిలో ఉద్యోగాలతో సహకరించవలసినదిగా సంఘ సేవాసంస్థలకు భారతప్రభుత్వ ఆదాయం, పౌర వ్యయాలశాఖమంత్రి డాక్టరు బెజవాడ గోపాలరెడ్డి విజ్ఞప్తిచేశారు; విజయవాడలో తక్కువ మొత్తాల నిలవ ఉద్యమం నిలవా సంఘాన్ని డాక్టరు గోపాలరెడ్డి ప్రారంభించారు.

రెండవ పంచవర్ష ప్రణాళిక కాలంలో తక్కువ మొత్తాల నిలవచేసే పథకం ప్రకారం రు 500 కోటు సేకరించాలని నిర్ణయించారు. అంటే సంవత్సరానికి రు 100 కోటు సేకరించాలని నిర్ణయించారు. మొదటి రెండు సంవత్సరాలలో చాలా తక్కువ వసూలు అయినదని డాక్టరు గోపాలరెడ్డి వివరించారు. రెండవ పంచవర్ష ప్రణాళికలోని విశేషాలనూ, ప్రణాళిక పెటుబడిని రు 4,800 కు పెంచడానికి ఇంతవరకూ జరిగిన కృషిని వివరించారు. ఇంకా ఇట్లా చెప్పారు: "రక్షణఖర్చు, ఆహార ధాన్యాల దిగుమతి ఖర్చువంటివి అనుకోకుండా పెరిగిపోతవి. వాటిని కూడా ఇందులోనుంచే భరించాలి."

"మనదేశము నుంచి ఇప్పటికంటే ఎక్కువ వసువులు విదేశాలకు ఎగుమతి అయితే తప్ప, ఇతర దేశాలపై మనం విధిగా ఆధారపడవలసి వస్తుంది. ప్రణాళికలు సక్రమంగా అమలు జరిగితే దేశంలోని ప్రజల స్థితిగతులు బాగుపడుతవి; పారిశ్రామికంగానూ, ఆహార ధాన్యాల విషయంలోనూ దేశం స్వయం సంపూర్ణం అవుతుంది. ఈ లక్ష్యాలు నెరవేరాలంటే ప్రజల సహకారం అత్యంతావసరం. పిలైవంతి ఎక్కువ డబ్బు నిలవచేసి తక్కువ మొత్తాల నిలవ పథకానికి ఇవ్వవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నాను."

సమావేశానికి రాష్ట్ర శాసన మండలి ఉపాధ్యక్షుడు శ్రీ జి. ఎస్. రాజు అధ్యక్షత వహించారు. ఈ పథకం ప్రకారం డబ్బు సేకరించడంలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న చిక్కులను తక్కువ మొత్తాల నిలవ ఉద్యమం ఉద్యోగి శ్రీ రామచంద్రన్ వివరించారు. ఈ పథకాన్ని జయప్రదము చేయవలసినదిగా ప్రజలందరికీ విజ్ఞప్తి చేశారు.

బర్మాలో నీవిన్ ప్రధాని మంత్రిత్వం

(రాంజీ తిరువాయి)

పదవిని నిర్వహించారు. 1956 జూన్‌లో ఒకసారి పదవిని త్యాగంచేసి, ఒక్క సంవత్సరంపాటు తమ పార్టీ మరమ్మతుకోసం పనిచేశారు. ఆ తర్వాత తిరిగి ప్రధానమంత్రి పదవిని తీసుకొని, ఇప్పటిదాకా బర్మాను నడిపించారు.

ఇవ్వాళ్ల ఉదయంనుంచి రంగూన్‌లో గట్టి పోలీసు బందోబస్తు అమలు జరుగుతూ వచ్చింది. ముఖ్యంగా పార్లమెంటు భవనంచుట్టూ ఈ ఏర్పాట్లు గట్టిగా జరిగాయి. కొంతమంది వామపక్షీయులు ప్రదర్శనాలు చేద్దామనుకున్నారు గాని, ఈ బందోబస్తులతో, ఆగిపోయారు.

శ్రీ నుు, పార్లమెంటులోతమ ప్రసంగంలో, తాను రాజీనామాఇచ్చి సైన్యానికి అధికారం అప్పగించవలసిన పరిస్థితులు ఎందుకు ఏర్పడాయో వివరించారు. దేశంలో జాతీయ సంయుక్త సంఘటనకోసం కృషి ప్రారంభించాకానే, మేము కమ్యూనిస్టులం అయిపోయినామన్న వదంతులు మొదలైపోయి. సైన్యంలోను, ప్రజలలోనుకూడా ఇటువంటి ప్రచారం జరిగిపోయింది. 10 సంవత్సరాలుగా సైన్యం, కమ్యూనిస్టులతో మహాపోరాటంతో పోరాటం సాగిస్తూ వస్తోంది. అటువంటి సందర్భంలో ఇటువంటి వదంతులు బయలుదేరడంతో, వారిలో సహజంగా అలజడి కలిగింది. నేను, నన్ను అనుసరించేవారు, అంతా, జాతీయ సంయుక్త సంఘటనకు ఇప్పుడు అంగీకరించి, తర్వాతి అజ్ఞాతవాసంలో వున్న కమ్యూనిస్టులతో చేతులు కలిపి చేస్తామని, దానితో సైన్యం దెబ్బతిని పోతుందని సైనిక నాయకులు భావించినట్లు తోస్తుంది. ఈ ఆలోచనవల్ల సైన్యంలో సహజంగా అలజడి కలిగింది. నన్ను అనుసరిస్తున్న పక్షం, ఒకప్పుడు, సైన్యంలో కొంతమంది నడివడికను విమర్శించింది. అందువల్ల సైన్యంలో మరీ అనుమానాలు ఎక్కువైనాయి. ఏదో విశేషం అండవుంది గనుకనే, సైన్యాన్ని, వీళ్లు ఇట్లా విమర్శింద గల్గుతున్నారు అని అంతా అనుకున్నారు. ఆ తర్వాత జరిగిన సంఘటనవల్లకూడా, సైన్యం ఇట్లా అనుకుంటున్నట్లు, దృఢమైంది.

అప్పుడు నేను జనరల్ నీవిన్‌తో ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపాను. బర్మాలో సైన్యం ఎదుగు తిరిగింది, అధికారాన్ని వశపరచుకుంటోంది అని, ఇతర దేశాలలో ప్రచారాలు బయలుదేరడం చూచి ఈపని చేశాను. అసలు జరిగిన సంగతులు ఏమిటో ప్రజలకు తెలియజెయ్యకపోతే, ఈ ప్రచారాల వల్ల అధిక ప్రమాదం జరగగలదనికూడా ఇటా చేశాను.

మొన్న జూన్ మాసంలో వా ప్రభుత్వంలోంచి కొంతమంది మంత్రులు రాజీనామా చేశారు. నామినవదవిని నిర్వహించారు. ఇతర పదవులవారూ యుద్ధభయం లేకుండా మనగలిగేందుకు వీలున్నదా నిరసిరాతీయ ఒప్పందంతో సంబ్రిటిష్ ప్రభుత్వం కృషి చేస్తూనే వుంటుందని బ్రిటిష్ రాణి ఎలిజబెత్ నేడు పార్లమెంటులో ప్రసంగించారు.

జినీవాలో కొత్తగా ఏడీనప్రారంభం కానున్న సంప్రతింపులు సఫలం కావాలనే ఆకాంక్షను వెల్లడించారు.

రాణి ఇవ్వాళ పార్లమెంటు కొత్త సమావేశంలో ఉపన్యసించారు. వివిధ విషయాలలో బ్రిటిష్ ప్రభుత్వం వహించేవైఖరి ఈ వుపన్యాసంలో స్థూలంగా పేర్కొనబడింది. పశ్చిమ ఆసియాలో ఆ ప్రజల ఆశయాలనూ, అవసరాలనూ పరిగణిస్తూ, అక్కడ విషమ వాతావరణం తొలగించటానికి సమితీ, ఆయా దేశాలూ తీసుకునే చర్యలలో తమ ప్రభుత్వం తోడ్పడుతుందని రాణి అన్నారు. సైప్రస్‌లో జనసమ్మతం జరిగినందుకు చింతి వెల్లడిస్తూ, అక్కడి శాంతి అభివృద్ధులకు అవకాశం కలిగే విధంగా పరిష్కారం సాధించటానికి తమ ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు.

పాల సహకార సంఘం సొమ్ము చోరి

హెడ్ గుమాస్తాకు 4 నెలలు ఖైదు

కాకినాడ, అక్టోబరు 28: పట్టణ పాల [illegible] సంఘం హెడ్ గుమాస్తా నిధాబత్తుల [illegible] రావు, సహకార సంఘం సొమ్ము [illegible] రు 1000 అపహరించిన నేరానికి అదనపు మేజస్ట్రేట్ శ్రీ ఎ. ఆర్. నారాయణరెడ్డి నాలుగు నెలలు ఖైదు శిక్ష విధించ

పత్రికా రచయితల వేతన నిర్ణయ సంఘం

మద్రాసు, అక్టోబరు 29: పత్రికా రచయితల వేతన నిర్ణయ సంఘం ఇవ్వాళ హిందూ, మెయిల్, స్వదేశమిత్రన్ పత్రికా ప్రతినిధులను విచారించారు.

నిన్న మాన్చెస్టరు (కాలిఫోర్నియా), నవ ఇండియా (కోయంబతూరు), మిళనాడు (మధురై), దినతంతి (మద్రాసు) పత్రిక, ఎకనామిక్ పేపర్ పత్రికలు రచయిత ప్రతినిధులు సంఘమునకు సాక్ష్యం ఇచ్చారు.

కావలెను

ఈ క్రింద స్థలములలో ఆంధ్ర పత్రిక, సచిత్ర వారపత్రిక, భారతులను వారిస్థాయి బ్యాన్లతో విక్రయించుటకు స్టాల్ వెండర్లు కావలెను.

ఊరు:	జిల్లా:
చీపురుపల్లి	విశాఖపట్నం
పాలమూరు	ప. గోదావరి

మేనేజరు, ఆంధ్రపత్రిక.

ఫిలిప్స్ రేడియోలు—

రొక్కముతకు లేక తేలిక వాయిదాలమీద లభించును. వివరములకు ఫ్రాన్సీ తెలిసికోండి: మ్యూజిక్ హౌస్, పాతుల్లాస్ రోడ్, మద్రాసు-2.

పనిదినములలో ఫోన్: 84069. సెలవు దినములు, ఆదివారములలో; 84068.

హైదరాబాద్ పాలిటెక్నిక్ రాఫిల్

టిక్కెట్టు 1 టికి రు. 1/-వంతున ఆంధ్రప్రదేశ్‌లో మాత్రము టిక్కెట్లు యిప్పుడు విక్రయింపబడుచున్నవి.

ఒక లక్షరూపాయలు విలువగల	200
బహుమతులు	
ప్రథమ బహుమతి	రు. 25,000
రెండవ బహుమతి	రు. 10,000
మూడవ బహుమతి	రు. 5,000
5 బహుమతులు 1 టికి	రు. 1,000
25 బహుమతులు 1 టికి	రు. 500
50 బహుమతులు 1 టికి	రు. 250
100 బహుమతులు 1 టికి	రు. 100.

టిక్కెట్లు విక్రయించువారికి రు. 15,000 బహుమతులు

మీ టౌంలకు మంచి కమిషన్, మీ టౌన్లనుండి లేక హెడ్ ఆఫీసునుండి టిక్కెట్లు లభించును. వివరములకు:

ఆనరరీ సెక్రటరీ,
'స్టాక్ హౌస్' సెకాబాద్
హైదరాబాద్. డక్కన్-4

ప్రకటన

మా క్లయింటు చినమోండతాలూకా, [illegible] శాఖపురములు పుష్పల [illegible] తెలియచేయునది [illegible] ప్రస్తుతం 6 ఆరుమాసముల గర్భవతి. పేర తెల్పిన పార్టీ ప్రస్తుత నివసించు మన సీమితములోనే. అయితేనేమి యెవరైన యేలాటి దస్తావేజులుగాని, పెళ్లిముద్ర కాగితములు గాని పేకరించినను చెల్లవని తెల్పుకొనవలెను.

శ్రీ గిరిరాజు వెంకటకృష్ణయ్య.
వకీలు, పర్సారావుపేట, గుంటూరు జిల్లా.

మద్రాసు స్మాల్ కాజెస్ కోర్టు
దావా నెం. 3917/58

వాది: కె. ఎస్. పణ్ణుగంచెట్టి.
ప్రతివాది: వి. ఎల్. జగన్నాథరాజు.

నెం. 217, పెరియబత్తూరు గ్రామం, పొన్నేరి తాలూకా-చెంగల్పట్టు జిల్లా.

